# శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు

- గ్రామాల్లో ఉత్సాహంగా దసరా సంబురాలు
- దుర్గామాత పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

మహ్మదాబాద్/గండీడ్, అక్టోబర్ 24 : దసరా ఉత్సవాలను ఉమ్మడి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. విజయదశమి సందర్భంగా గ్రామాల్లో ప్రధాన ఆలయాల వద్ద శమీచెట్టు వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి పెట్టుకుని దసర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. దసర ఉత్సవాల్లో భాగంగా ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గమాతలను పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి దర్శించుకొని ఉమ్మడి మండల ప్రజలకు దసర శుభాకాంక్షలు తెలియజేశారు. సాయంత్రం గ్రామాల్లో వివిధ రకాల పూలతో బతకమ్మలను తయారు చేసి మహిళలు బతకమ్మల పాటలతో ఆడిపాడి సమీప చెరువు బతకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ ఉమ్మడి మండలాల అధ్యక్షులు పెంట్యానాయక్, భిక్షపతి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గోపాల్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తుల్జాభవానీ ఆలయంలో దుర్గామాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



పాలమూరు : ఓబులాయపల్లిలో శమీ వృక్షం పూజలు చేస్తున్న ప్రజలు

## పాలమూరులో..

పాలమూరు, అక్టోబర్ 24 : మహబూబ్‌నగర్ మండలం కోటకదిర, కోడూరు, అప్పాయిపల్లి, ఓబులాయపల్లి, పోతన్‌పల్లి, మాచన్‌పల్లి, అల్లీపూర్, దివిటిపల్లి, ధర్మపూర్, తెలుగుగూడెం, జమిస్తాపూర్, చౌదర్‌పల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో సోమవారం దసరా సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రజలు గ్రామ శివారులో ఉన్న శమి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శమి ఆకుతో ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ సుధాశ్రీ, వైస్ ఎంపీపీ అనిత, గ్రామాల సర్పంచులు శ్రీకాంత్‌గౌడ్, ఆంజనేయులు, మల్లికార్జున్‌రెడ్డి, రాంచంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మమత, శంకరమ్మ, మంగమ్మ, జరీనాబేగం, సత్యమ్మ, చంద్రకళ, మల్లురమ్య, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్

మహబూబ్‌నగర్‌మెట్టుగడ్డ, అక్టోబర్ 24 : జిల్లా పోలీసుల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి క్లాక్‌టవర్ చౌరస్తా, డీఎంహెచ్‌వో ఆఫీస్, రాంమందిర్‌చౌరస్తా, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, భగీరథకాలనీకమాన్, పసుల కిష్టారెడ్డిగార్డున్, షాసాబ్‌గుట్ట, న్యూటౌన్ బస్టాండ్ మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు 10 కీమీ మేర మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటర్లలో నమ్మకాన్ని కల్పించడానికి, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. శాంతిభద్రతలకు ఆటంకం కలకుం డా పట్టణంలో 10 కీలో మీటర్ల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించగా మన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలు ప్రతిఒక్కరూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకారం అం దించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు MD Faizal S/o Mohammed Rafi, age 33 years, Occ: Business, R/o H.No.1-6-50, Ashok Nagar, Narayanpet town & Dist., **Applicant / Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***

Open residential plots No.3 & 20 admeasuring 266.66 Sq. Yrds., out of Sy.No.65/1a/2, 65/1A/a, 65/2A/2 situated at Vallampalli Village Shivara, Utkoor Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** 15 Ft. Road, **West:** Plot No.2 & 21, **North:** Others Plot ,**South:** 20 Ft. Road

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Munnur Raghupathi S/o Hanmi Reddy, age 30 years, Occ: Govt. Employee, R/o H.No.3-34, Kottapalli Village, Maddur Mandal, Narayanpet Dist., **Applicant / Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***

Open residential plots No.26 & 36 admeasuring 250 Sq. Yrds., Out of Sy.No.394/A, situated at Singaram Village Shivara, Narayanpet Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Plot No.38, **West:** 20 Ft. wide Road, **North:**20 Ft. wide Road,**South:** Plot No. 27 & 35

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

## అంగరంగ వైభవంగా అమ్మవారికి అశ్వవాహన సేవ

పాలమూరు, అక్టోబర్ 24 : మహబూబ్‌నగర్ సింహగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సోమవారం అమ్మవారికి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో అభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి వేద మంత్రాలతో మంగళవాయిద్యాల నడుమ వైభవంగా అశ్వవాహనసేవ నిర్వహించారు. అదేవిధంగా ద్వారకామాయి సాయిబాబా మందిరంలో ప్రతిష్ఠాపించిన అమ్మవారికి, రాజారాజేశ్వరీ ఆలయంలోని అమ్మవారికి, రేణుకా ఎల్లమ్మతల్లి అమ్మవారికి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠాపించిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సుందరీకరణ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, భక్తులు, మహిళలు, వార్డుల సభ్యులు పాల్గొన్నారు.



అమ్మవారికి అశ్వవాహన సేవ నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు



ట్యాంక్‌బండ్ వద్ద ఉత్సవాలకు హాజరైన ప్రజలు



సంగీత నాట్యం చేస్తున్న నృత్య కళాకారులు



ట్యాంక్‌బండ్‌పై పటాకుల కాలుస్తున్న నిర్వాహకులు

# ట్యాంక్ బండ్ వద్ద దసరా ఉత్సవాలు

పాలమూరు, అక్టోబర్ 24 : మొట్టమొదటి సారిగా మహబూబ్‌నగర్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద ఐలాండ్‌పై దసరా ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో మునుపెన్నడూ లేని విధంగా దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆర్య సమాజ్ మందిరం వద్ద మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ధ్వజదారి కండేకుమార్‌కు పూలమాల వేసి ఊరేగింపును ప్రారంభించారు. రాంమందిర్ చౌరస్తా, గడియారం చౌరస్తా మీదుగా ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఐలాండ్‌లో నాటిన జమ్మిచెట్టు వద్దకు ర్యాలీ కొనసాగింది. అక్కడ పటాకులు పేల్చి ఉత్సవాలను నిర్వహించారు. ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేజీపై కళాకారులను భక్తీ సంగీత నృత్యా విభావరి ఎంతో ఆకట్టుకున్నది. పట్టణవాసులు పెద్ద ఎత్తున ట్యాంక్‌బండ్ వద్దకు తరలివచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ‘ 1 ’ లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. **Cont. 7799955358, 7799955357**

NT-MBNR

**WANTED**

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడిస్) కావలెను. **Call +91 9059899575, 9885781835, 9398226899**

NT-MBNR

★ **రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల** ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

**PLOT FOR SALE**

★ **కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్** ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

**LAND FOR SALE**

★ **C.C. కుంట మండలం, లాల్‌కోట** మరియు **నెల్లికొండి** మధ్యలో నెల్లికొండి శివార్, **100 ft BT Road (Bus Road)** కు ఆనుకొని వున్న భూమి 2 ఎకరముల 18 గుంటల అమ్మకమునకు కలదు. సంప్రదించగలరు. బెటర్ ప్రాపర్టీ ఫర్ ఇన్వెస్ట్మెంట్. లోకేషన్ పంపబడును. ఓనర్ సెల్ : **9440075532.**

NT-MBNR

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only

*For Advertisement Enquiry*
*Please Contact...*

**9182777641**
**9182777654**
**9182777794**